### ఎస్‌జీటీ, ఎస్ఏ తెలుగు

# బోధనా పద్ధతులు.. భాష– వివిధ భావనలు

## భాష - నిర్వచనాలు

- పదాలు, వాటి అర్థాలే భాష – **నిఘంటుకారులు**
- ప్రకృతి ప్రత్యయ పద నిరూపణయే భాష – **వ్యాకరణకారులు**
- మనసులోని భావాలను వ్యక్తీకరించేందుకు ఉపయోగపడే అర్థవంతమైన కంఠధ్వనుల సముదాయం భాష – **సామాన్య మానవుడు**
- అలవోకగా ఉత్పన్నమయ్యే కంఠధ్వనుల సాధనాలతో కేవలం మానవ సంబంధమై సహజేతర పద్ధతి ద్వారా మానవోద్రేకాల్ని, ఆలోచనల్ని, వాంఛల్ని తెలియజేసేది భాష – **సఫీర్**
- మాటలాడే అలవాట్ల సంక్లిష్ట వ్యవస్థ భాష – **హాకెట్**
- అనంతమైన వాక్యాల సముదాయం భాష – **ఎమ్మెన్ బాచ్**
- ఏ సాధనం ద్వారా మానవులు తమ అభిప్రాయాలను ఎదుటివారికి తెలియజేస్తూ పరస్పరం సహకరించుకుంటారో అలాంటి వారి కంఠధ్వనుల వ్యవస్థ భాష – **సైమన్ పాటర్**
- మానవుడు పరస్పరం తమ ఆలోచనలను యాదృచ్ఛిక నిర్మాణం కలిగిన కంఠ ధ్వనుల సహాయంతో వ్యక్తంచేసే విధానమే భాష – **జాన్ పి.హాగ్స్**
- యాదృచ్ఛిక నిర్మాణ సౌష్టవం కలిగి, మానవ సమాజంలో భావ వినిమయానికి, పరస్పర సహకారానికి, సంస్కృతి పరివ్యాప్తికి దోహదపడే వాగ్రూప ధ్వని సంకేత సముదాయమే భాష – **స్టట్ వర్ట్**
- భాష అనేది భావాల్ని వ్యక్తీకరించే సంకేతాల వ్యవస్థ – **ఎఫ్.డి.సాసురే**
- మనసులోని భావపరంపరను ఏ పదాల ద్వారా, ఏ వాక్యాల ద్వారా ఎదుటివారికి అందిస్తారో అలాంటి పదాలు, వాక్యాలే భాష – **శ్రీరామచంద్రవర్మ**
- భాష అనేది ప్రత్యేక నియమాల సముదాయం ఆధారంగా నిర్మించిన ప్రత్యేక వాక్యాల సముదాయం – **నోమ్ చామ్‌స్కీ**
- భాష.. ఒకేఒక అంశం లేదా లక్షణం గల విషయం కాదు. సమాజంలో మానవ సంబంధాలు ఎంత సంక్లిష్టమైనవో అంతే సంక్లిష్టమైన మానవీయ ప్రక్రియ – **ఎస్కే వర్మ, ఎన్.కృష్ణస్వామి**

## వ్యవహారిక భాషోద్యమాన్ని సమర్థిస్తూ వచ్చిన రచనలు:

1. ఆధునికాంధ్ర రచన – **గురజాడ అప్పారావు**
2. గ్రామ్యవాద విమర్శనం – **పానుగంటి లక్ష్మీనరసింహం**
3. గ్రామ్యామా? గ్రాంథికమా? – **మల్లాది సూర్యనారాయణ శాస్త్రి**
4. ఆంధ్రభాషా సంస్కరణ విమర్శనం – **పురాణపండ మల్లయ శాస్త్రి**
5. గ్రీకు పురాణ కథలు – **సెట్టి లక్ష్మీనరసింహం**
6. బీజగణితం – **పి.టి.శ్రీనివాస అయ్యంగార్**
7. విధిలేక వైద్యుడు – **వేదం వేంకటాచలమయ్య**
8. ఆంధ్రభాషా సంస్కరణ – **తాతా సుబ్బరాయశాస్త్రి**
9. ఆంధ్రభాష – **వజ్ఝల చినసీతారామశాస్త్రి**
10. కళింగ దేశ చరిత్ర – **గురజాడ అప్పారావు**



www.sakshieducation.com

11. విమర్శాదర్శం – బుర్రాశేషగిరిరావు

- **ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి** వృత్తి పదకోశాల ఆధారంగా తెలుగు ప్రాంతాన్ని నాలుగు భాషా మండలాలుగా విభజించారు. అవి...

| భాషా మండలం | వ్యవహార ప్రాంతాలు/జిల్లాలు |
|---|---|
| పూర్వ మండలం | విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం |
| దక్షిణ మండలం | రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం |
| ఉత్తర మండలం | తెలంగాణ జిల్లాలు |
| మధ్య మండలం | కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలు |

- కేంద్రీయ విద్యావిషయక సలహా పరిషత్తు (సీఏబీఈ) రూపకల్పన మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో త్రిభాషా విధానం ఇలా ఉంది..
  1. **ప్రథమ భాష:** మాతృభాష లేదా ప్రాంతీయ భాష – తెలుగు
  2. **ద్వితీయ భాష:** జాతీయ అనుసంధాన భాష- హిందీ
  3. **తృతీయ భాష:** అంతర్జాతీయ అనుసంధాన భాష- ఇంగ్లిష్

## త్రిభాషా సూత్రం-అభిప్రాయాలు:

- త్రిభాషా సూత్రం సంస్కృత భాషా వ్యాప్తికి గొడ్డలి పెట్టు – **కేఎం మున్షీ**
- పరభాష మాధ్యమంలో విద్యాబోధన.. సోపానాలు లేని సౌధం వంటిది – **ఠాగూర్**
- మనం జాతీయ సమైక్యతను సాధించేందుకు, అంతర్జాతీయంగా గుర్తింపు పొందేందుకు పలు భాషల అధ్యయనం అవసరం – **సర్వేపల్లి రాధాకృష్ణన్**
- ఇతర దేశాల్లోని బాలబాలికల మాదిరి మన పిల్లలు కూడా కనీసం నాలుగైదు భాషలను అభ్యసించడం మంచిది – **జవహర్‌లాల్ నెహ్రూ**
- మనం సంస్కృతాన్ని మర్చిపోతే భారతదేశాన్ని మరచినట్లే.. ఎందుకంటే అది మన సంస్కృతిని ప్రతిబింబిస్తుంది – **జవహర్‌లాల్ నెహ్రూ**
- మనం ప్రపంచాన్ని దర్శించాలంటే ఆంగ్ల గవాక్షం నుంచి వీక్షించాలి – **జవహర్‌లాల్ నెహ్రూ**

## తెలుగు అధికార భాషా సంఘం పీఠాన్ని అలంకరించినవారు:

1. వావిలాల గోపాలకృష్ణయ్య
2. వందేమాతరం రామచంద్రారావు
3. అనసూయాదేవి
4. సి.నారాయణరెడ్డి
5. కొత్తపల్లి వీరభద్రారావు
6. నండూరి రామకృష్ణమాచార్యులు
7. పి.యశోదారెడ్డి
8. గజ్జెల మల్లారెడ్డి
9. మాడుగుల నాగఫణిశర్మ
10. పరుచూరి గోపాలకృష్ణ
11. ఏబీకే ప్రసాద్
12. మండలి బుద్ధప్రసాద్

www.sakshieducation.com

## పీఠాన్ని అలంకరించిన మహిళలు:

అనసూయాదేవి, పి.యశోధా రెడ్డి

## కనీస అభ్యసన స్థాయిలోని 9 సామర్థ్యాలు:

1. శ్రవణం
2. భాషణం
3. పఠనం
4. లేఖనం
5. భావావగాహనం
6. ప్రాయోగిక వ్యాకరణం
7. స్వయం అధ్యయనం
8. భాషోపయోగం
9. శబ్దజాలంలో అధికారం (పదజాలాభివృద్ధి)

| భాషోత్పత్తి వాదాలు | | |
|---|---|---|
| **ఉత్పత్తి వాదం/సిద్ధాంతం** | **వ్యవహార నామం** | **ప్రతిపాదకులు** |
| 1. భగవద్దత్త వాదం | దైవప్రసాద వాదం | ప్రాచీనులు |
| 2. భౌ–వౌ వాదం | అనుకరణ వాదం, ధ్వన్యనుకరణ వాదం | లిబ్నెజ్ |
| 3. డింగ్ డాంగ్ వాదం | పాథాజెనిక్ థియరీ, ప్రకంపనా వాదం | మాక్స్ ముల్లర్ |
| 4. పూ పూ వాదం | టట్ టట్ వాదం, సంకేత వాదం | జార్జి విల్లిస్ |
| 5. యొహిహో వాదం | యెహె హూ వాదం | నోరి |
| 6. విమర్శనా వాదం | సమాలోచనా వాదం | .......... |
| 7. క్రమపరిణామ వికాస వాదం | సహజ పరిణామ సిద్ధాంతం | డార్విన్ |
| 8. ధాతువాదం | ధాతుజన్య వాదం, రూట్ థియరీ | యాస్కాచార్యుడు |
| 9. సంపాదనా వాదం | అనుభవ వాదం, పాండిత్య వాదం | బ్లూమ్‌ఫీల్డ్ |
| 10. స్వతస్సిద్ధ వాదం | ఇన్నెట్ థియరీ | నోమ్‌చామ్‌స్కీ |
| 11. సంగీత వాదం | ది మ్యూజికల్ థియరీ | అట్టో జెస్పర్‌సన్ |
| 12. సంసర్గ వాదం | కాంటాక్ట్ థియరీ | జి.రెవెజ్ |

## మాదిరి ప్రశ్నలు

1. **విలియం జేమ్స్ ప్రకారం మానవుడు?**
ఎ) సంఘజీవి బి) భాషించు మృగం సి) సామూహిక శక్తి డి) వివేకవంతమైన ప్రాణి

2. **మాక్స్ ముల్లర్ ప్రతిపాదించిన వాదం?**
ఎ) యోహిహోవాదం బి) డింగ్‌డాంగ్ వాదం సి) బౌ బౌ వాదం డి) పూపూ వాదం

3. **మాట్లాడే భాషకు, రాసే భాషకు ఎక్కువ తేడా ఉండకూడదనేది ఏ భాష ముఖ్య ఉద్దేశం?**
ఎ) గ్రాంథికం బి) ప్రామాణికం సి) వ్యవహారికం డి) మాండలికం

4. వ్యవహారిక భాషను సమర్థిస్తూ గ్రామ్యవాద విమర్శనం అనే గ్రంథాన్ని ఎవరు రాశారు?
ఎ) గురజాడ అప్పారావు  బి) పానుగంటి లక్ష్మీనరసింహం
సి) మల్లాది సూర్యనారాయణ  డి) పురాణపండ మల్లయ శాస్త్రి

5. హేతువాదాన్ని స్వీకరించి భాష కూడా జన్మసిద్ధమని పేర్కొన్న భాషావేత్త?
ఎ) బ్లూ ఫీల్డ్  బి) మాక్స్‌ముల్లర్  సి) యాస్కాచార్యుడు  డి) నోమ్‌చామ్‌స్కీ

6. 'ప్రతి వ్యక్తి మాట్లాడేది మాండలికమేగానీ భాష కాదు.. మాండలికాల సమాహార రూపమే భాష' అని పేర్కొన్నది?
ఎ) గిడుగు రామమూర్తి  బి) మాక్స్ ముల్లర్  సి) సర్ జార్జ్ గ్రియర్సన్  డి) సి.పి.బ్రౌన్

7. భారత రాజ్యాంగంలో 1-14 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందజేయాలని పేర్కొన్న అధికరణం?
ఎ) 14వ  బి) 17వ  సి) 42వ  డి) 45వ

8. తెలంగాణ జిల్లాల్లో ప్రజలు మాట్లాడే మాండలికం దేని పరిధిలోకి వస్తుంది?
ఎ) పూర్వ మండలం  బి) ఉత్తర మండలం  సి) దక్షిణ మండలం  డి) మధ్య మండలం

9. రాష్ట్ర రాజకీయ పరిపాలన, న్యాయసంస్థల్లో వ్యవహరించే భాషను పూర్వం ఏమని పిలిచేవారు?
ఎ) అధికార భాష  బి) కార్యాలయ భాష  సి) రాజ భాష  డి) దేశ భాష

10. విశ్వవిద్యాలయ స్థాయిలోనూ బోధనా భాషగా తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఫార్స్ చేసిన కమిటీ?
ఎ) గ్విన్ సంఘం  బి) కొఠారీ కమిషన్  సి) కేఎం మున్షీ సంఘం  డి) జాతీయ విద్యా కమిషన్

11. లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా గ్రంథకర్త?
ఎ) బద్రిరాజు కృష్ణమూర్తి  బి) బిషప్ కాల్డ్‌వెల్  సి) సర్ జార్జ్ గ్రియర్సన్  డి) మాక్స్ ముల్లర్

12. మహాత్మా గాంధీ మాతృభాష మాధ్యమ భాషగా ఉండాలని ఏ పత్రికలో పేర్కొన్నారు?
ఎ) స్వరాజ్య  బి) మాతృభూమి  సి) హరిజన  డి) సత్యాగ్రహి

13. వ్యవహారిక భాషావాదాన్ని సమర్థిస్తూ గ్రామ్యమా? గ్రాంథికమా? అనే రచన చేసినవారు?
ఎ) పానుగంటి లక్ష్మీనరసింహం  బి) మల్లాది సూర్యనారాయణ శాస్త్రి
సి) పురాణపండ మల్లయ శాస్త్రి  డి) చిలకమర్తి లక్ష్మీనరసింహం

14. దేశంలో ఒకే విద్యా ప్రమాణాలను సాధించేందుకు ప్రాథమిక దశ విద్యార్థుల కోసం వేటిని ప్రవేశపెట్టారు?
ఎ) బోధనోపకరణాలు  బి) బోధనా సోపానాలు  సి) కనీస అభ్యసన స్థాయిలు  డి) బోధనా లక్ష్యాలు

15. ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులే పలుకుతుందనే నానుడి ఏ భాషా వాదాన్ని సమర్థిస్తుంది?

ఎ) సత్వస్విద్ధ వాదం
బి) క్రమ పరిణామ వికాస వాదం
సి) సాంకేతిక వాదం
డి) సంపాదన వాదం

16. అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా జిల్లాల్లో విస్తృతంగా పర్యటించి కార్యాలయాల్లో తెలుగు భాష అమలుకు విశేష కృషి చేసిన వారు?

ఎ) సి.నారాయణరెడ్డి
బి) గజ్జెల మల్లారెడ్డి
సి) నండూరి రామకృష్ణమాచార్యులు
డి) వావిలాల గోపాలకృష్ణయ్య

17. పెద్ద పట్టణాల్లో సభలు నిర్వహించి, మూడు నిమిషాల పాటు 'ఇంగ్లిష్ పదాలు ఉపయోగించకుండా ఏదైనా అంశంపై తెలుగులో మాట్లాడటం' అనే పోటీల ద్వారా తెలుగు భాషాభివృద్ధిని ప్రోత్సహించినవారు?

ఎ) పరుచూరి గోపాలకృష్ణ
బి) సి.నారాయణరెడ్డి
సి) నండూరి గోపాలకృష్ణమాచార్యులు
డి) మాడుగుల నాగఫణిశర్మ

18. 'ఆంధ్ర భాషా సంస్కృతుల ప్రచారం' ఏ సంస్థ ప్రధాన లక్ష్యం?

ఎ) ఆంధ్ర సారస్వత పరిషత్తు
బి) తెలుగు అకాడమీ
సి) అధికార భాషా సంఘం
డి) తెలుగు విశ్వవిద్యాలయం

## సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. బి | 2. బి | 3. సి | 4. బి | 5. డి | 6. బి | 7. డి | 8. బి |
| 9. సి | 10. ఎ | 11. సి | 12.సి | 13. బి | 14. సి | 15. డి | 16. సి |
| 17. ఎ | 18. ఎ | | | | | | |

www.sakshieducation.com